ఆల్ ది బెస్ట్..

పది పరీక్షలు నేటి నుంచే..

- జిల్లాలో 8,191 మంది విద్యార్థులకు 49 కేంద్రాలు
- ఉచితంగా బస్సులు నడపనున్న ఆర్టీసీ
- అన్ని కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, కంట్రోల్ రూమ్

మహబూబాబాద్ రూరల్, మార్చి 17 : పదో తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం జిల్లా అధికార యంత్రాంగం సర్వంసిద్ధం చేసింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కలిపి 8,191 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఇందులో 4,239 మంది బాలురు, 3,952 మంది బాలికలు ఉండగా, పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 49 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. 49 సెంటర్ల కోసం 470 మంది ఇన్విజిలేటర్లు, 49 మంది చీఫ్ సూపరింటెండెంటెంట్లు, మూడు సిట్టింగ్, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతోపాటు 49 మంది డిపార్ట్‌మెంట్ అధికారులను నియమించారు. ఏజెన్సీ, దూర ప్రాంత విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి వచ్చేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. వీటిని ఉచితంగానే నడుపనున్నారు. విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా, ప్రశాంత, ఆహ్లాదకర వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు అన్నీ సిద్ధం చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్షకు వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా మండల, జిల్లా అధికారులు పర్యవేక్షించనున్నారు. ప్రతి కేంద్రం వద్ద వైద్యసిబ్బంది, అన్ని రకాల మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచనున్నారు.

అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్

పది పరీక్షలకు కేటాయించిన జిల్లాలోని అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండనున్నది. పరీక్షతో సంబంధం లేని వారు కేంద్రాల వైపుగా వెళ్తే కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి అధికారులు పరీక్షలపై సమావేశాలు నిర్వహించి, అందరికీ మార్గనిర్దేశం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి తీసుకొచ్చేలా అవగాహన కల్పించారు.

పనులను పరిశీలిస్తున్న కార్యదర్శి కుమారస్వామి

వైకుంఠధామానికి నీటి సౌకర్యం

గార్ల, మార్చి17 : గార్ల సమీపంలోని పాకాల ఏరు వద్ద గల వైకుంఠధామానికి ఎట్టకేలకు నీటి సౌకర్యం కల్పించారు. నీరు లేక పాకాల ఏరు ఎండి పోయి దహన సంస్కారాల నిమిత్తం వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. దీనికి తోడు వైకుంఠధామం వద్ద ఏర్పాటు చేసిన బోరు మోటరు, సర్వీస్ వైరు, విద్యుత్ బోర్డు, ఇనుప కిటికీలు, తలుపులను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. నీటి సౌకర్యం కల్పించాలని ప్రజలు అధికారులకు విన్నవించుకోగా, ఆదివారం పంచాయతీ సిబ్బందితో కాల్వలు తవ్వించి, పైపులైన్లు వేసి నీటి సౌకర్యం కల్పించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

★GNM నర్సులు, మెడికల్ షాప్ సేల్స్‌మెన్స్ మరియు Lab-టెక్నిషియన్స్ అనుభవం గల వారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM.
NTW-0362

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

అమల్లోకి ఎన్నికల కోడ్

- అధికారులు 24/7 అప్రమత్తంగా ఉండాలి
- మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 15,26,998 మంది ఓటర్లు..
- 1783 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, మార్చి 17 : పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని అధికారులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. ఆదివారం ఆయన కలెక్టరేట్‌లో విలేకరులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 7,81,339 మంది మహిళలు, 7,45,554 మంది పురుషులు, 105 మంది థర్డ్ జెండర్, మొత్తం 15,26,998 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరి కోసం 1158 లోకేషన్లలో 1783 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చశామన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలున్నాయని, మహబూబాబాద్‌లో 2,57,856 మంది, డోర్నకల్‌లో 2,22,103 మంది, ములుగులో 2,32,374 మంది, నర్సంపేటలో 2,35,004, పినపాలో 2,03,138 మంది, ఇల్లెందులో 2,24,454 మంది, భద్రాచలంలో లక్షా52,139 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. జిల్లాలో కోడ్ ఆఫ్ కండక్ట్ ఎంఎంసీ, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, స్వీప్ యాక్టివిటీలకు సంబంధించి 16 మంది నోడల్ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో వసతులు కల్పించామన్నారు. పోలింగ్‌లో పాల్గొనే అధికారులకు ఇప్పటికే రెండు సార్లు శిక్షణ తరగతులు నిర్వహించామని తెలిపారు. జిల్లా ఎన్నికల కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం అధికారులు అప్రమత్తంగా పని చేయాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రచార సభల కోసం ముందస్తుగా అనుమతులు పొందాలని, లేకపోతే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలుంటాయన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం వార్తలను గమనించి పేపర్లలో ప్రకటించాలని సూచించారు. అనంతరం మినీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)లు, పోలింగ్ కేంద్రాలు, పర్యటనలు, సభల అనుమతులు, ఎన్నికల నిర్వహణకు వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమాల్లో అడిషనల్ కలెక్టర్ ఎం డేవిడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో, అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీ తిరుపతిరావు, డీపీఆర్వో రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ నాయకులు సురేశ్‌నాయుడు, బీఆర్ఎస్ నాయకుడు మార్నేని వెంకన్న, టీడీపీ నాయకుడు కొండపల్లి రాంచందర్‌రావు, ఆర్డీవో అలివేలు, ఎన్నికల సూపరింటెండెంట్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

కోడ్ ముగిసే వరకు ప్రజావాణి రద్దు

పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసే వరకు కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రజావాణి తేదీలను వెల్లడిస్తామన్నారు. ప్రజలు గమనించాలని కోరారు.

ధరలకనుణంగా వేతనాలు నిర్ణయించాలి

కురవి, మార్చి 17 : పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 73 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పనిచేస్తున్న రూ.కోటి20 లక్షల మంది నష్టపోయేలా కనీస వేతనాలు చాలా తక్కువగా నిర్ణయించారని తెలిపారు. పారిశ్రామిక వేత్తల ఒత్తిడికి తలొగ్గకుండా కనీస వేతనాలు రూ.26వేలుగా సవరించి జీవోలు విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పాలసీని ప్రకటించాలని కోరారు. గ్రామ పంచాయతీ, మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు మే నెలంతా ఒకేసారి సెలవులు ప్రకటించాలని కోరారు. మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, నాగభూషణం, గోపయ్య, చంద్రావతి, గోపమ్మ, శ్రీను, వనజ, జయమ్మ, పూర్ణ, కిషన్ పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గూడూరు, మార్చి17 : మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలలో 1991-92 సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మామిడితోటలో మిత్రులందరూ కలుసుకొని సరదాగా గడిపారు. కోరె పాపయ్య, శ్రీనివాస్, యాకూబ్‌ఆలీ, సాంబయ్య, శ్రీశైలం, వీరస్వామి, రమేశ్, లక్ష్మణ్, జ్యోతి, శశిరేఖ, వసంత, సుజాత పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది అప్రజాస్వామిక పాలన

కొత్తగూడ: వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

బయ్యారం, మార్చి 17: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నదని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు, సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి భిక్షం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వెంకటరామయ్య విజ్ఞానకేంద్రంలో పూసనపల్లి కుట్ర కేసు పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీని ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తున్నదన్నారు. ఫిబ్రవరి 14న ఖమ్మం సమీపంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి అశోక్‌ను అరెస్టు చేసిన పోలీసులు ఇల్లెందు సమీపంలోని పూసనపల్లి అడవుల్లో అరెస్టు చేసినట్లుగా తప్పుడు రిమాండ్ రిపోర్ట్‌లతో కుట్ర కేసును బనాయించిందని ఆరోపించారు. తమది ప్రజాప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్.., ఇచ్చిన హామీలను గాలికి వదిలి అక్రమ కేసులను పెడుతున్నదన్నారు. వెంటనే కుట్ర కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుడుం వీరభద్రం, నాయకులు భగవాన్ లింగమల్లు, మంగీలాల్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలి

కొత్తగూడ: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర, రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం పూసపల్లి కుట్ర కేసును బనాయించిందని, ఇది దుర్మార్గమని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర సహ య కార్యదర్శి శ్రీశైలం అన్నారు. ఆదివారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పాలడుగుల కృష్ణ స్మారక భవనంలో పూసపల్లి కుట్ర కేసు ను ఎత్తేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి అశోక్‌తో కొందరిని ఖమ్మం సమీపంలో ఫిబ్రవరి 14న అరెస్టు చేసి, 17న రిమాండ్‌కు తరలించారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పరిసరాల్లోని పూసపల్లి వద్ద అరెస్టును చూపించినా, రిమాండ్ రిపోర్టులో పోలీసులు తప్పు డు పద్ధతులకు పోలీసులు పాల్పడ్డారని విమర్శించారు. ఈ కేసులో మొత్తం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అగ్ర నాయకత్వాన్ని ఇరికించినట్లు తెలిపారు. కుట్రపూరితంగా పెట్టిన పూసపల్లి కేసును తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గజ్జి సోమ న్న, మంగన్న, లక్ష్మయ్య, వెంకన్న, బంగారి లక్ష్మయ్య, ఐల్లక్క, వెంకటమ్మ పాల్గొన్నారు.

మున్నూరు కాపులు ఐక్యంగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 17 : మున్నూరు కాపులు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని మున్నూరు కాపుల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ, పట్టణప్రాంతాల్లో ఉన్న మున్నూరు కాపులను చైతన్యం చేస్తూ, స్థానికంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అనంతరం మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జన్నారెడ్డి శ్రీనివాస్, అశోక్, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, నరేందర్, మహేందర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

గార్ల, మార్చి17: మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన కమ్యూనిస్టు యోధుడు కాగితపు వెంకటి (80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆదివారం దశ దిన కర్మ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల నాయకులు తోట కొండల్‌రావు, పల్లెబోయిన లింగయ్య, తాళ్లూరి శ్రీనివాస్‌రావు, కే ఈశ్వర్‌లింగం పాల్గొన్నారు.

యాచకుడి మృతి

తొర్రూరు, మార్చి 17: యాచకుడు మృతి చెందిన సంఘటన తొర్రూరు మున్సిపాలిటీలో ఆదివారం జరిగింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది పోలీస్, మెడికల్ డిపార్ట్‌మెంట్ సహకారంతో యాచకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తొర్రూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంజీనాయక్, సీహెచ్‌వో రాజ్‌కుమార్, వార్డ్ ఆఫీసర్ దేవేందర్, భిక్షపతి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరించండి

ఎంపీ కవితను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

బయ్యారం, మార్చి17 : మండల కేంద్రంలోని కోందడరామస్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని మహబుబాబాద్ ఎంపీ, బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం కోరారు. ఇల్లెందుకు వెళ్తున్న ఆమె మార్గమధ్యంలో ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతుసాయం చేస్తానన్నారు. అనంతరం ఆలయ కమిటీ కవితను సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుమారి, డైరెక్టర్ నాగమణి, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వరావు, వేమిశెట్టి కోటేశ్వరావు, వేం యాకూబ్‌రెడ్డి, శ్రీనివాస్, వైఎస్‌రెడ్డి, బోస్ సత్తిబాబు పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు ఇవ్వాలని వినతి

ఫోన్ ద్వారా కలెక్టర్‌కు విన్నవించిన ఎంపీ

గూడూరు/మహబూబాబాద్ రూరల్, మార్చి17 : రైతుల పొలాలు ఎండిపోతున్నాయి.. చేతికొచ్చిన పంట దెబ్బతింటున్నదని, వెంటనే సాగునీరు అందించాలని బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, ఎంపీ కవిత కలెక్టర్‌కు విన్నవించారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి ఓ శుభకార్యానికి వెళ్లిన ఎంపీ కవితను ఆ ప్రాంత రైతులు కలిశారు. నీరు లేక తమ పంట పొలాలు ఎండిపోతున్నాయని, దయచేసి అధికారులతో మాట్లాడి నీరందించేలా కృషి చేయాలని వేడుకున్నారు. వెంటనే స్పందించిన ఎంపీ ఫోన్ ద్వారా కలెక్టర్‌ను సంప్రదించారు. పరిస్థితిని వివరించారు. పక్కనే ఉన్న పాకాలవాగులోని నీటిని రైతుల పొలాలకు అందించి ఆదుకోవాలని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. నీటిని అందిస్తామన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా..

రూ.38వేల ఆర్థిక సాయం అందజేసిన బాల్య మిత్రులు

బయ్యారం, మార్చి 17: ఆపదలో ఉన్న కుటుంబానికి బాల్య స్నేహితులు అండగా నిలిచారు. మండలంలోని అల్లిగూడెం గ్రామానికి చెందిన దార రాజకుమార్ ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న 2000-01 సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు, స్నేహితులు రూ.38వేల ఆర్థిక సాయాన్ని రాజ్‌కుమార్ కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా రీడ్ ఫౌండేషన్ సభ్యులు బోడ గన్నా, భూక్య రవి రాజకుమార్ పిల్లల చదువు, ఆరోగ్య రీత్యా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మిత్రులు రవీందర్‌నాయక్, సతీశ్, కే వీరన్న, కృష్ణ, రవిరాజ్, రవి చందు, సుదర్శన్, సుధాకర్, ఐల్లయ్య, శివ కుమార్ అశోక్, నరేశ్, కమల్, వెంకీ పాల్గొన్నారు.

తనిఖీ కేంద్రం ఏర్పాటు

కేసముద్రం, మార్చి 17: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కోరుకొండపల్లి క్రాస్ రోడ్డు వద్ద తనిఖీ కేంద్రాన్ని మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటర్లను ప్రలోభ పెట్టేవిధంగా డబ్బు, మద్యం, ఇతర సామగ్రి తరలింపును అడ్డుకోవాలని సూచించారు. ప్రతి వాహనాన్ని క్షణ్ణంగా పరిశీలించాలన్నారు. ఆయన వెంట సీఐ సదయ్య, ఎస్సై వంశీధర్ ఉన్నారు.

పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న డీఎస్పీ తిరుపతిరావు

ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి

దంతాలపల్లి, మార్చి 17: రాతి సమయంలో గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని దొనకొండా, లక్ష్మీపురం గ్రామాల పరిధిలోని పాలేరు వాగు నుంచి రాత్రిపూట గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్లతో ఇసుకను తోడేస్తున్నారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో భూ గర్భ జల మట్టం తగ్గిపోయి పంటలకు సాగునీరు అందడం లేదన్నారు. పాలేరు వాగులోకి వచ్చిన నీరంతా కిందికి వెళ్లిపోతున్నదన్నారు. ఎన్నోసార్లు పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో సొంత ఖర్చుతో ఎక్స్‌కవేటర్ సారయంతో ట్రెంచ్(కందకం) కొట్టించినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

పాలేరు వాగు వద్ద రైతులు ఏర్పాటు చేసిన ట్రెంచ్ కందకం

అక్రమ కేసులను ఎత్తేయాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 17 : ప్రభుత్వం కుట్ర పూరితంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పట్టణంలోని విక్రమ్ నగర్ కాలనీ వాసులపై కేసులు నమోదు చేసిందన్నారు. ప్రజా సంఘాల్లో పనిచేస్తున్న నాయకులపై అక్రమంగా కేసులు పెట్టటడం సరికాదన్నారు. ఇలాంటి చర్యలను మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, కృష్ణ, శివరావు, భిన్నమ్మ, శారద పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడి మృతి

డోర్నకల్, మార్చి 17 : అమ్మపాలెం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు వల్లభనేని సీతయ్య (84) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. అతడికి ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. కుటుంబ సభ్యులను సీపీఎం నాయకులు పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం నాయకులు ఉప్పెనపల్లి శ్రీనివాస్, బొమ్మన అశోక్, జేవీఆర్, మల్లేశం ఉన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

గూడూరు, మార్చి17 : మండలంలో వివిధ గ్రామాల్లోని రౌడీ షీటర్లకు సీఐ బాబూరావు, ఎస్సై నగేశ్ ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. స్థానిక సర్కిల్ పోలీస్ స్టేషన్‌కు రౌడీ షీటర్లను పిలిపించి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు, అల్లర్లు సృష్టించవద్దన్నారు.

రాజకీయ ప్రచారాల ఫ్లెక్సీల తొలగింపు

నెల్లికుదురు, మార్చి 17 : పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఆదివారం గ్రామపంచాయతీ సిబ్బంది మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లోని రాజకీయ ప్రచారాల ఫ్లెక్సీలను తొలగించారు. అభివృద్ధి పనులన శిలాఫలకాలకు ముసుగులు వేశారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్, మార్చి 17: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మున్సిపల్ సిబ్బంది డోర్నకల్ పట్టణంలోని విగ్రహాలకు ముసుగులు వేశారు. రాజకీయ నాయకుల వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలను తొలగించారు. ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ హమ్మద్ సూచించారు.

నెల్లికుదురు: రాజకీయ ప్రచారం ఫ్లెక్సీలను తొలగిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

మూఢనమ్మకాలపై కళాజాత

దంతాలపల్లి, మార్చి 17: మండలంలోని రేపోణి గ్రామంలో దంతాలపల్లి పోలీసుల ఆధ్వర్యంలో మూఢనమ్మకాల నిర్మూలనపై కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కరుణాకర్ మాట్లాడుతూ.. యువత గుట్కా, గంజాయి, గుడంబా వంటి చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, మహిళలకు ఇబ్బందులు ఎదురైతే వెంటనే 100 నంబర్‌కు పోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, గణేశ్, భగ్గు, కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

గుండెపాటుతో జీపీ కార్మికుడి మృతి

హుస్సేన్(ఫైల్)

దంతాలపల్లి, మార్చి 17: గుండెపాటుతో జీపీ కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మడలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ (64) గ్రామ పంచాయతీ కార్యాలయంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం ఇచ్చారు. అప్పుటికే హుస్సేన్ మృతి చెందాడు. అతడికి భార్య, ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

నెల్లికుదురులో ఉచిత వైద్య శిబిరం

నెల్లికుదురు, మార్చి 17 : ధాత్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ అంబటి అజయ్‌కుమార్, డాక్టర్ నమ్రత దేవులపల్లి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో దవాఖాన ఏరియా మేనేజర్ మద్ది ఉమేశ్, సిబ్బంది రాహుల్, మాధురి, అక్షయ, విద్య, రాకేశ్ పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతిబసు

కురవి, మార్చి 17 : పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుడు గంధసిరి జ్యోతిబసు ప్రభుత్వాన్ని కోరారు. కురవి మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక వీరేందర్, నిమ్మశెట్టి మురళి, చంటి, మహేందర్, వినోద్, దేవేందర్ పాల్గొన్నారు.

కాట్రపల్లి అడవిలో మంటలు

అగ్నికి ఆహుతవుతున్న అడవి

కేసముద్రం, మార్చి 17: కాట్రపల